# పత్రికా ప్రకటన

తేది: 16.08.2017

# మహిళల స్వీయ రక్షణ, నైపుణ్యాలు, విద్య విలువలపై సమన్వయ సమావేశం

సమాజంలో మహిళల స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు మరియు విద్య యొక్క విలువలు అనే అంశాలపై నగర పోలీస్ శాఖ, వాసవ్య మహిళా మండలి, విజయవాడ విన్నర్ వీల్ క్లబ్, డా॥ ఎన్.టి.ఆర్. హెల్త్ & సైన్స్ యూనివర్శిటీ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యం మరియు యాక్సిస్ బ్యాంక్ భాగస్వామ్యంతో సంయుక్తంగా 17.8.17న అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

వాస్యవ్య మహిళా మండలిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.... మహిళా సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సమానత్వం కోసం ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళా మిత్రను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అంశం ఒక్క పోలీస్ శాఖ బాధ్యతగా అనుకోకుండా ప్రజలు, సమాజంలో మహిళలు, వివిధ మహిళా ఆర్గనైజేషన్‌లు, ఎన్‌జిఓల ప్రతి ఒక్కరూ కలసి ఇదొక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్ళడం ద్వారా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే నగరంలో మహిళల సమస్యల పరిష్కారం కోసం విజయవాడ పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు ప్రజల్లో ఆలోచన మొదలై చాలా వరకు అవగాహన వచ్చిందన్నారు. ముఖ్యంగా సమాజంలో పిల్లలు, వృద్ధులు మరియు మహిళ గురించి ప్రత్యక చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ క్రమంలో మహిళా మిత్ర, వృద్ధమిత్ర  మరియు బాలమిత్రల ద్వారా పలు కార్యక్రమాలను అమలు పరుస్తూ సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలియజేశారు. అలాగే మహిళల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. ఈ క్రమంలో శ్రీమతి చెన్నుపాటి విద్యా గారి ఆధ్వర్యంలో వాసవ్య మహిళా మండలి ద్వారా మహిళల సామాజిక సమస్యల పరిష్కారాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్తూ, నగర పోలీస్ శాఖకు సహకరించడం అభినందనీయమని కొనియాడారు. నూతన అమరావతి రాజధానిలో విజయవాడను సురక్షిత మరియు నేరరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు.

అనంతరం మహిళల స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు మరియు విద్య యొక్క విలువలు అనే అంశాలపై ప్రసంగించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు, యువత, మహిళలకు ఆత్మ రక్షణ, జీవన నైపుణ్యాలు, విలువలు అంశాలపై కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

కార్యక్రమంలో వాసవ్య జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, మహిళా మండలి శ్రీమతి చెన్నుపాటి విద్య, శ్రీమతి డా.కీర్తి, విజయవాడ లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణ టాట ఐపిఎస్, వాసవ్య మహిళా మండలి, విన్నర్ వీల్ క్లబ్, డా॥ ఎన్.టి.ఆర్. హెల్త్ & సైన్స్ యూనివర్శిటీ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ప్రతినిధులు, యాక్సిస్ బ్యాంక్ వారు, నగరంలో విధులు నిర్వహిస్తున్న ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, మహిళా మిత్ర కోఆర్డినేటర్లు, మహిళా మిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --